No. M. R. 3152 Estd. 1930
LICENCE NO. 4.

# జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY NELLORE. (S. I.)
సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 19 సంచిక 21 | శుక్రవారం 21-5-48 — నెల్లూరు | వెల 0-2-0

## బాపూజీ స్మారకనిధికి విరాళాలు విరివిగా యివ్వండి

భారతపిత బాపూజీ స్మారకనిధికి ప్రతి ఒక్కరు కనీసం పది రోజుల ఆర్జనను సమర్పించుకొనవలసినదిగా భారత కాంగ్రెసు కోరింది. ఆంధ్రప్రజలు యీ విజ్ఞప్తి ననుసరించి తమ పది రోజుల ఆదాయాన్ని యీ నిధికి విరాళంగాయిచ్చి మహాత్ముని ఆశయాలపట్ల తమ భక్తి విశ్వాసాలను ప్రకటించ కోర్తాము.

# దోపిడీ విధానానికి ఎడమీయని సర్వోదయ సమాజస్థాపనే భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ లక్ష్యం ★ ★



భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రారంభమై నాటికి 12 నెలలయింది. భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఒకటుంది. దీనికి 'జాతీయం' చేర్చి, ప్రయోజనం కొరకుగాక, "దోపిడీవిధానానికి ఎడమీయని సర్వోదయ సమాజస్థాపనే" లక్ష్యంగాగల ఒక ప్రత్యేక కార్మికసంస్థను నెలకొల్పారు మన జాతీయనాయకులు.

ఆనాడు భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధినేతలుగా ఎన్నిసంవత్సరాలపాటు మన కాంగ్రెస్ నాయకులున్నారేమి! జవహర్లాల్ నెహ్రూ, సుభాస్ చంద్రబోస్, మన వి. వి. గిరి ప్రభృతులంతా యీ కార్మికసంస్థకు సారథులై, వారిహక్కులకు కాపాడిన వారే.

కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు కేవలం రాజకీయ స్వాతంత్ర్య సంపాదనయందే తమ బలాన్ని, బలగాన్ని అగ్నం చెయ్యడంవల్ల కార్మికులమీద అంత శ్రద్ధచూపలేక పోయారు. వారాశించిన స్వరాజ్యమొచ్చింది. ఆ వచ్చిన స్వరాజ్యఫలాలను అందరు ప్రజలకు సమానంగా వినియోగించుటకు మన నాయకులు ప్రయత్నిస్తే అవరు సంపాయించిన స్వరాజ్యానికే ముప్పుదెస్తున్నారు యీకమ్యూనిస్టులు. వారి ఆశయసిద్ధికి విఘ్నంగడంలేదని, అమాయకులైన యీ కార్మికులను ప్రతిబంధకంగా వినియోగించుకొంటున్నారు. కేవలం అజ్ఞానంతో తప్పుత్రోవ త్రొక్కుతున్న కార్మికులను, సన్మార్గానపడిపి, స్వరాజ్యవిలువను, వారి బాధ్యతను గుర్తెరిగించుటకే యీ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వచ్చింది.

కార్మికుల జీవితాలు ఆశావంతంగా చేయడం యీ కార్మిక సంస్థ పవిత్రాశయం. కార్మికుల యీ హక్కుల సంరక్షణకు ఉత్పత్తిని పెంచవలెనని, దేశాన్ని స్వయంసమృద్ధంగా తయారుచేయుటకు సాధనమైన నమ్మకంను కలిగించుట, శాంతి నమ్మకమైన విధానాల ద్వారా ప్రయత్నించడం యీ సంస్థ ధ్యేయం. ఇలాటి ఉత్తమసంస్థ ఏర్పాటు అందరికి ఆనందాన్ని చేకూర్చింది. ఈ సంస్థను అందరూ అభినందించారు.

కాని యీ సంస్థలో కాంగ్రెసుకు ఎక్కువ ప్రాబల్యమున్నదని, కాంగ్రెస్‌లో యికమీదట ప్రభుత్వ [illegible] పోషిస్తుందని [illegible] యీ కార్మిక సంస్థ బాకాయని [illegible]

• ఆసేతు హిమాచల పర్యంతం •

★ బొంబాయిలో జాతీయ కార్మికసంస్థ వార్షికోత్సవం
★ హైదరాబాద్ విషయం 24 తేది లోపల తేలుతుందా?
★ కాశ్మీర్ విభజనకు మౌంట్ బాటన్ ప్రయత్నం

యించింది. దేశ క్షేమాభివృద్ధికోసం, పరిశ్రమల అభివృద్ధి కోసం. [illegible] యీ విషయం [illegible]. కేవలం పార్టీ సంబంధిత దృష్టితో యీ ధర్మకు గడంగిన సోషలిస్టు పార్టీ చర్య అందరు గర్హించారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సాంవత్సరిక వార్షికోత్సవం మొన్న 16 తేది బొంబాయిలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగింది. దేశనాయకు లందరు దానికి శుభసందేశాలు పంపారు. సంఘస్థాపకులు సర్దార్ పటేల్ తన సందేశంలో యీ విధంగా తెలియజేశారు.



"పెక్కు సంవత్సరాలక్రిత గాంధీజీ స్థాపించిన హిందూస్తాన్ మజ్దూర్ సేవకసంఘం యజమానులకు, కార్మికులకు మధ్య సుహృద్భావాన్ని సంపాదింపచేయడమే గాక వారి విధులనుగూడా నేర్పింది. రాజకీయ పోరాటంలో కాంగ్రెస్ నిమగ్నమైయున్న అవకాశాన్ని కొన్నివర్గాలు తీసుకొని కార్మికులను పెడదారిన త్రొక్కించింది. విద్వేషాలనుపెంచి దేశానికి, కార్మికులకుకూడా హాని చేశారు. జాతీయప్రభుత్వం అధికారం స్వీకరించగనే వీరిలో వివేకోదయమగుతుందని ఆశించాము. కాని మాకుఆశాభంగం కలిగింది. అందువలన పారిశ్రామిక రంగంలో ప్రవేశించి, న్యాయమైన పద్ధతులద్వారా దేశ శ్రేయస్సుకు కృషిచెయ్యడానికి అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిశ్చయించింది. ఉత్పత్తిని అధికంచేసి, దానిని సమానంగా పంపకంచేయాలనే ఆశయం తోనే, పారిశ్రామిక సంధిని, యుద్ధవిరమణను ఆచరణలో పెట్టదలచుకొంది. తన లక్ష్యాలకు కట్టుబడివుంటూ, యీసంస్థ కార్మికవర్గానికి, యావత్ప్రజానీకానికికూడా సార్థకమైన ప్రజాసేవ చేయ్యగలుగుతుందనే నావిశ్వాసం"

కాబట్టి దేశంలోని అందరు కార్మికులు, దేశాభివృద్ధినరికట్టే కమ్యూనిస్టుల, యితరులమాటలు విని పెడదారిపట్టక, స్వరాజ్యాన్ని సంపాయించిపెట్టిన జాతీయ మహాసంస్థ కాంగ్రెసుకు అనుబంధమైన యీ జాతీయ కార్మికసంస్థలో చేరి అధికోత్పత్తికి, పారిశ్రామికరంగంలో ప్రశాంతికి పాటుపడడం సముచితం.

* * *

హైదరాబాద్‌కు యీనెల 24 తేది ఆఖరు గడువుగా నిర్ణయించారట. జరి ఎంతమాత్రం నిజమో మనకేమాత్రం తెలియదు. కాని హైదరాబాద్ ప్రధాని లాయక్ ఆలీ భారతయూనియన్‌తో దానికి 'కనీస' షరతులు అడిగాడట. వాటినే మొన్న 16 తేది భారత గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ ప్రత్యేక రాయబారిద్వారా పంపాడు. ఆజాబులోని విషయాలు బయటకు తెలియకపోయినా, వాటిని సర్దార్ పటేల్ అంగీకారంతోనే పంపివుంటారని వూహ. షరతులు:– నైజాం వెంటనే భారత యూనియన్‌లో చేరడం, సంస్థానంలో ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడం, రజాకార్లను నిషేధించడం. ఇంతకంటె 'కనీసం' యింకేమి వుండబోదు. దాటి జరిగితే నీటిమీదనే జరగాలి.

* * *

కాశ్మీర్ విషయంలో విభజనవాదం బయలుదేరుతున్నది. దీనికి మౌంట్ బాటన్ సిమ్లా కాన్ఫరెన్సులో బీజాలు నాటుతున్నారట.

జవహర్లాల్ నెహ్రూ యీమధ్య సిమ్లాలో మౌంట్ బాటన్ ఆతిథ్యం తీసుకొంటున్నారు. యీ విభజనసూత్రాల ఎలాగైనా నెహ్రూ చేత ఒప్పించాలని మౌంట్ బాటన్ ప్రయత్నిస్తున్నాడట. గత సంవత్సరం యిదే సమయంలో సిమ్లాలోనే దేశవిభజనకు మౌంట్ బాటన్ పునాదులువేశాడు. విభజనకు కాశ్మీర్ ప్రజలు ఒప్పుకోరు. తన సంస్థానంలో కొంతమంది దొంగలు [illegible] కాశ్మీర్ నేత అబ్దుల్లా అసలే ఒప్పుకోడు. భారత విభజనవల్ల సమస్యలు ఎలా దక్కుతున్నాయో, కాశ్మీర్ విభజనవల్ల యీ వివాదం అలాగే పరిష్కారం కాబోతుంది అంతే.

తూర్పు యిండియా రైల్వేలో డెహ్రాడూన్ ఎక్స్‌ప్రెస్ పడిపోయినందున 17 మంది మరణించారు. 80 మంది గాయపడ్డారు.

ఓం నమశివాయ హర హర మహాదేవ్
పంచాక్షరీ మంత్రమహిమచే భక్తి పరవశులనుజేయు



గగ్గయ్య • పి. యస్. ఆర్
ఋష్యేంద్రమణి
సుందరమ్మ
నటించిన
మురళీ పిక్చర్సువారి

భక్త
★ శ్రీయాళ ★

త్వరలో
ఆంధ్రదేశమంతటా
సంచారము చేయబోతున్నది

| వివరములకు— | ఆంధ్ర | రాయలసీమ |
|---|---|---|
| మురళీపిక్చర్సు, మద్రాసు. 14. | ఫేమస్ ఫిలిం సర్క్యూట్ నెల్లూరు. | శ్రీసాయినాథ్ డిస్ట్రిబ్యూటర్సు గుంతకల్లు. |

ఈగిల్ మార్కు

నీలగిరి తైలము




పి. ఆర్. ఓ. స్టోర్సు,
49, అన్నాపిళ్ళైవీధి — మదరాసు.



— పుట్టతేనె —



మీ బంధువులు బాగా ఆరోగ్యంగా ఉండాలంటే ఆను పాన మైనట్టి మంచి పుట్టతేనె వాడవలెను.
పాపులర్ ప్రొడక్ట్సు కంపెనీ.
13 వరదాముత్తియప్పన్ వీధి, జి. టి. మద్రాసు.



రత్నప్రభ ఆంధ్రదేశ మునందు మొదటినుండియు ప్రసిద్ధికెక్కినది.



నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. కావలసిన ఆర్డరులిస్తే వెంటనే చేసి యివ్వబడును.



మంచి రకాలు
★
బెంగుళూరు
బెనారసు
బెంగాలు
మిల్లు
బిన్నీ
చేనేత

అన్నిరకాల తక్కువ ధరలకు
దొరికే చోటు
రాయవరపు వెంకటరయ్య & సన్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు


## నోటీసు

★

టి. కె. మూర్తి అండ్ కో, నెల్లూరు.
టి. పద్మా అండ్ కో, నెల్లూరు.
టి. కె. ఎం. సర్వీస్, నెల్లూరు అనే పేర్లతో నేను చేసిన వ్యవహారాలు ఒక సంవత్సరంక్రిందనే సమాప్తి చేయబడినవి. అందువలన నా తరఫున వ్యవహరించడానికి గాని, సరకులను అనుపవర్తన అమ్మడానికిగాని, కొనడానికిగాని, మరేవిధంగానైనా నన్ను అట్టి వ్యవహారాలలో బంధపడానికి గాని యెవ్వరికీ అధికారము లేదు.

టి. కృష్ణమూర్తినాయుడు,
20, సిరాజ్ రామలింగయ్యంగార్ రోడ్డు.
వేపేరి — మదరాసు

# చిత్రజగత్

రాజమండ్రి ఈస్టర్న్ ఆర్టు ప్రొడక్షన్సువారు శ్రీమతి అంజలీదేవిని "గాంధీనగర్"లో ఒక నాయికగా వేషముతో పరిచయంచేయడానికి తీసుకొని పోతున్నారు. శ్రీ వైదిపెంట్రాళ్లుగారు, కథచెప్పేరట. శ్రీ ఏరం గారు, సంభాషణలు, శ్రీ. శ్రీ. గారు పాటలు వ్రాస్తారట.

\+ \+ \+

శోభనాచల పిక్చర్సువారి కీలుగుఱ్ఱంమీద అంజలీదేవి, నాగేశ్వరరావుగార్లు యెక్కి దక్షిణాది నుండి ఉత్తరాదికి పయనించనున్నారు.

\+ \+ \+

సువర్ణలతా పిక్చర్సువారి "సువర్ణమాల" త్వరలోనే చక్కగా చెక్కుచెదరని పనులతో రాగలదట. పెద్దలు నెల్లూరువారికి కళాకాంతుల గమనించుమగాక.

\+ \+ \+

శోభనాచలవారి మదాలస విడుదలైనది చెప్పుతున్నారు. కాళ్ళజ్జలు మదాలస చేయుటాడిశాదర్శనం వంటిదే దవనంతరాలవేనని అంటున్నారు.

\+ \+ \+

వ్యాహినీవారి "రోహిణి" ఆక్టోబరు బయల్దేరనున్నారు. యింతలోపల మనమంతా గుండెలమీద చేయివేసికొని నిద్రపోవచ్చు.

\+ \+ \+

మురళీ పిక్చర్సువారి "రక్తకన్నీరు" ప్రేక్షకులకు భక్తిప్రేమలన్నీ తెలియజేసే అందుకు బయల్దేరుతున్నారు త్వరలోనే.

\+ \+ \+

పద్మనాభా పిక్చర్సువారి "చంద్రిక"లో అంజలీదేవి. కాంచనం ఎర్రిరాజుహాస్యంతో యీ సంవత్సరంలోనే విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నారు హడావిడిగా ముమ్మరంగా సాగిస్తున్నారు.

\+ \+ \+

కాంతారావు, నవయుగ ఫిలింసువారు "ఆదర్శం" అనేచిత్రాన్ని తీసేందుకు సిద్ధపడ్డారు. మరలకాంచనమాల హాస్యనటుల అందరికీ అవకాశం చూపించేలందుకు. పెట్టుబడిపెట్టు శ్రీ యరగోగినేని వెంకటసుబ్బయ్యగారు పెట్టేందుకు అంగీకరించి కెమేరావర్కు చేశారు. చిత్రానికి పరిపూర్ణ గాంభీర్యం చేకూర్చే సంగతులు యింకా వున్నవి.

\+ \+ \+

చలనచిత్ర ప్రేక్షకులారా, గంధరగోళమేనని; పత్రికా ప్రకటనలను పంగనామాలేనని; అంటున్నారు. నిజమెంతో! అబద్ధమెంతో! అనుభవజ్ఞులకే తెలియాలి. నిజంలేనిదే అబద్ధముండదు. అబద్ధంలేనిదే నిజముండదు.

\+ \+ \+

యూనిటీ పిక్చర్సువారి "సాయిబాబా"ను యింకా యింట్లోనుండి సమనిపోలేదు. భక్తులు తెందుకొని బయటపడుటకు మనసు తెంపుచేసికొంటున్నారు.

\+ \+ \+

శోభనాచలవారి నెక్స్టు పిక్చర్ "మ్యాజిక్ హౌస్" అట. మాయాబజారును మించి వుంటుంది కాబోలు.

—


నెల్లూరు ★ ఆనందకరముగు
మణిటాకీస్‌లో అయిదోవారము




మణిటాకీస్‌లో మరల మ్యాటినీలు ప్రారంభింపబడినవి 22-5-48 మొ॥ 23-5-48 వరకు శని, ఆదివారము వుదయం 9—30 గంటలకు ఇంగ్లీషు పిక్చరు

LADY IN THE LAKE



జమీన్ రైతు
సాలుసరి రు 8—0—0 లు
విడిప్రతి 0—2—0



దివ్యమైన సౌఖ్యము నిచ్చును




★ వనమూలికా కొషధులచే తయారుచేయబడినది
శ్రీ విష్ణు ఆమ్ల తలనూనె
నెల్లూరుజిల్లాకు—ఒంగోలు డివిజనుకు ఏకైక ఏజంట్లు:-
దీ ఇండిపెండెంటు జనరల్ స్టోర్సు,
స్టోన్‌హౌసుపేట — నెల్లూరు.



ఇనాం పెద్ద పెద్ద

మేలైన మిటాయిలతో తయారై



ప్రఖ్యాతి చెందిన
లక్ష్మి సుగంధ
వక్కపొడి
అన్నిచోట్ల దొరుకును
లక్ష్మీ బీటిల్‌నట్ వర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు
★ వక్కలు పొడిచేసి యివ్వబడును



శాస్త్రీయ ఆయుర్వేద
పేటెంటు ఔషధములకు..
క్షీరసముద్రం ఫార్మసీ
రాజమండ్రి






ఉత్తమమైన
వక్కపొడి వాడండి
సాకరియా డిపో
- నెల్లూరు -



పక్షవాతమునకు
PARALYSIS CURE (Regd)
మామందు అమోఘంగా పనిచేస్తుంది. ఆహార దారనుండి మిమ్మల్ని విముక్తులచేస్తుంది. పథ్యము పట్టవలసినపనిలేదు. వారంమందు రు. 7—0—0
డాక్టరు బొమ్మా కేశవులు
(సకిలాల స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు



దంతరోగాలన్నిటికీ
దంత చికిత్సలకుగాని — పండ్లు కట్టుటకుగాని వీరిని చూడండి
★
డాక్టర్. యస్. కె. రావు
కోమలవిలాస్ మిద్దెమీద.
ట్రంకురోడ్డు — నెల్లూరు


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 99 Thipparajuvari St, Nellore.